News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :288 | ఖమ్మం | సోమవారం, డిసెంబర్ 2, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సంక్రాంతి తర్వాత
# రైతు భరోసా

**భారాస హయాంలో రెండుసార్లు కూడా రూ.లక్ష రుణమాఫీ సరిగా చేయలేదు. ఏక మొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు విడతల్లో చేశారు. చివరి నిమిషంలో ఎన్నికల సమయంలో అవుటర్ రింగ్ రోడ్డును అమ్మి 21,35,557 మంది రైతులకు రూ.11,909.31 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. నాలుగున్నర ఏళ్ల తర్వాత రుణమాఫీ చేయడం వల్ల.. వడ్డీ కింద రైతులు రూ.8,578.97 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. దీంతో నికరంగా భారాస ప్రభుత్వ హయాంలో చేసిన రుణమాఫీ రూ.3,330.34 కోట్లు మాత్రమే.**

- సన్నాలకు రూ.500 బోనస్ కొనసాగుతుంది
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ
- తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్‌ఎంటీ వంటి రకాలు పండించాలని రైతులకు విజ్ఞప్తి
- రూ.2 లక్షల వరకూ రుణమాఫీ 100 శాతం పూర్తయినట్లు స్పష్టీకరణ



'రెండోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకూ.. ఐదేళ్లలో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రూ.2 లక్షల వరకూ రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి.. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ 100 శాతం పూర్తయింది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. "2023 వానాకాలం రైతుబంధు (ప్రస్తుత రైతు భరోసా)ను కేసీఆర్ ఎగ్గొట్టారు. మేం అధికారంలో రాగానే రూ.7,625 కోట్ల రైతుబంధు బకాయిలను చెల్లించాం. కొత్తగా ఈ పథకం అమలుపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విధివిధానాలు ఖరారు చేసి, సంక్రాంతి పండగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమచేస్తాం. భవిష్యత్‌లోనూ ఈ పథకం కొనసాగుతుంది" అని సీఎం స్పష్టం చేశారు. భారాస, భాజపా నేతలు చెప్పే కట్టుకథలను, అవాస్తవాలను రైతులు విశ్వసించొద్దని కోరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పలువురు మంత్రులు, నేతలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు."పాలమూరులో శనివారం జరిగిన రైతు పండగలో వేల మంది రైతులు పాల్గొని ఆశీర్వాదం ఇచ్చారు. ఇది ప్రభుత్వానికి గొప్ప శక్తినిచ్చింది. ఆ సభలో పాల్గొన్న రైతులకు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 568 రైతు వేదికల నుంచి పాల్గొన్న లక్షల మంది రైతులందరికీ కృతజ్ఞతలు. వారి ఆశీర్వాదం, సంపూర్ణ మద్దతుతో ఇంకా 9 సంవత్సరాలు ఈ ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధిస్తుందని

వివరాలు 2లో..

# మనం గర్జిస్తే ఢిల్లీ ప్రధాని సీటు కదలాలి

## ఖబర్దార్.. ఈడీ దాడులు జరిగినా వెనక్కి తగ్గేదేలేదు: ఎమ్మెల్యే వివేక్
## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో 'మాలల సింహ గర్జన' సభ..

- మనువాదుల బూట్లు నాకే కుక్కలు ఉన్నారు
- మీలా 30 ఏండ్లు పోరాడితే.. ఈ దేశాన్నే ఏలుతాం
- ఈ దేశంలో మాలలను కదిలించే శక్తి మాకుంది





మాలల సింహ గర్జన మీటింగ్‌ను ఎంతో మంది అవహేళన చేశారు.. కానీ సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చి సభను సక్సెస్ చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అన్నారు. మాలల సింహ గర్జన సభకు ఇంత జనం హాజరవుతారని ఎవరూ ఊహించలేదని సంతోషం వ్యక్తం చేశారు. మన ఆత్మ గౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్న ఎమ్మెల్యే వివేక్.. మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఇవాళ వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం (డిసెంబర్ 1) హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో పెద్ద ఎత్తున తలపెట్టిన మాలల సింహ గర్జన సభలో ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. ఈ దేశంలో 3 వేల ఏండ్ల నుంచి కుల వివక్ష కొనసాగుతోందని.. దళితులకు ఫ్రీడం రావాలని అంబేద్కర్ ఆలోచించారని అన్నారు.


వివరాలు 2లో..

- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అని రాహుల్ గాంధీ అంటున్నారు
- మాలలకు రిజర్వేషన్లు 20 శాతం చెయ్యాలి.. జనాభా ప్రకారం రిజర్వేషన్లు చెయ్యాలి
- దేశంలో కులవివక్ష ఏండ్ల సంది నడుస్తోంది.. చదువుల్లో, నిధుల్లో సమాన అవకాశాలు కల్పించలేదు
- బాబా సాహెబ్ అంబేద్కర్ దళితులకు ఫ్రీడమ్ కోసం పాటు పడ్డారు.
- మాలలకు వ్యతిరేకంగా మాట్లాడే రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ సభ హెచ్చరిక
- సుప్రీంకోర్టు నిర్ణయంపై మాలలు ఉద్యమిస్తారని తేలిపోయింది
- పార్లమెంట్‌లో మాలల గురించి చర్చ జరగాలి
- బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నాం
- తెలంగాణ, ఏపీ కాదు ఢిల్లీలో చర్చ జరగాలి
- ఢిల్లీ వరకూ మాలల పోరాటం చేరితే మోదీ కుర్చీ కదలాలి
- పరేడ్ మైదానం కాదు రోడ్డుపై నిల్చొని మాలలు సభను సక్సెస్ చేశారు
- మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదు
- దేశంలోనే మొదటి సారిగా ఇంత మంది మాలలు ఒకే చోట చేరారు
- సికింద్రాబాద్ మైదానానికి తరలి వచ్చినట్టే ఢిల్లీకి రావాలి.. మేం అండగా ఉంటాం
- మా హక్కులను కాలరాసే విధంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది
- మాలలు ఆత్మ బలిదానం కోసం అయినా సిద్ధంగా ఉండే వ్యక్తులు





## అలా జరిగితే సమాజం నశించిపోతుంది



జనాభా తగ్గుదలపై ఆర్ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా లో క్షీణత కొనసాగితే సమాజం దానంతట అదే నశించిపోతుందని పేర్కొన్నారు. నాగ్పు ర్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసం గించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చా టిచెప్పారు. కుటుం బాలు సమాజంలో భాగమని తెలిపారు. "జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం జనాభా పెరుగుదల రేటు 2.1 కన్నా దిగువకు వెళ్తే.. సమాజం నశిస్తుంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. అదే విధంగా

వివరాలు 2లో..

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

## నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు సహా ఏడుగురు నక్సల్స్ మృతి!

- ఏటూరునాగారం అటవీప్రాంతంలో కాల్పుల మోత
- ఉదయం పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు
- ఏడుగురు నక్సల్స్ మృతి



ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో ఈ ఉద యం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావో యిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేతలైన నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్న

వివరాలు 2లో..

# బతికే ఉందాం.. మరో నలుగురిని బతికిద్దాం..

## 'ఎక్స్'లో లోకేశ్ భావోద్వేగ పోస్టు

- అన్నా... అన్నా అని పిలిచేవాడివి... కార్యకర్త ఆత్మహత్యపై నారా లోకేశ్ ఆవేదన
- శ్రీను అనే కార్యకర్త ఆత్మహత్య
- కదిలిపోయిన నారా లోకేశ్
- ఆపద వచ్చినప్పుడు ఈ అన్న గుర్తుకు రాలేదా అంటూ భావోద్వేగం

వివరాలు 2లో..



# 6 అబద్ధాలు, 66 మోసాలు..

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల



- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు.

వివరాలు 2లో..

# మనం గర్జిస్తే ఢిల్లీ ప్రధాని సీటు కదలాలి

- మొదటి పేజి తరువాయి
కుల వివక్ష చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు రిజర్వేషన్లు కల్పించారని.. కానీ ఇవాళ ఆ రిజర్వేషన్లన్నీ ఎత్తివేసే కుట్ర జరుగుతోందని కీలక వ్యాఖ్యలు చేశారు.
ముందు క్రిమిలేయర్ అంటారు.. ఆ తర్వాత రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు . మాలల బలమేమిటో ఈ సభ ద్వారా నిరూపించుకున్నామన్నారు. దళిత సమాజం గురించి అంబేద్కర్ ఆలోచించారు. తన తండ్రి కాకా వెంకటస్వామి దళితుల కోసం పోరాటం చేశారు.. అందులో మాల, మాదిగ చూడలేదు. ఇప్పుడు కాకా అడుగు జాడల్లోనే నేను నడుస్తున్నానని అన్నారు.
మాలలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన వివేక్.. మాలలపై దుష్ప్రచారం చేస్తే సహించమని హెచ్చరించారు. అంబేద్కర్ ను విమర్శిస్తే మాలలు ఊరుకోరు ఖబడ్దార్ అని వార్నింగ్ ఇచ్చారు. మాలలు అంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాలలు తక్కువగా ఉన్నారని ఇన్నాళ్లు భావించారు.. ఈ సభకు వచ్చిన జనమే అలాంటి వాళ్లకు చెంపచెట్టులాంటిదన్నారు. రాజకీయ పార్టీల్లో మాలల పట్ల చిన్నచూపు ఉందని.. అలాంటి రాజకీయ పార్టీలకు చెంపపెట్టు మన ఈ మాల సభ అన్నారు. మంత్రి పదవి కోసం మాలల పోరాటం చేస్తున్నామని కొందరు అంటున్నారు. కానీ తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిని.. పదవుల కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే.. ఎన్నో పదవులు ఇస్తాం అంటూ ఆఫర్ వచ్చాయని.. కానీ అన్నింటినీ తృణపాయంగా విడిచి పెట్టానని చెప్పారు. మాలల కోసం పోరాటం చేస్తోన్న తనపై ఈడీ దాడులు చేసిన వెనక్కి తగ్గలేదని తేల్చి చెప్పారు. మీ అందరికి మేము అండగా ఉన్నామని మాలలకు భరోసో కల్పించారు.

**మాల జాతిని కాపాడే బాధ్యత మాపై ఉంది: ఎమ్మెల్యే వినోద్**

మాలల కోసం మా ఫ్యామిలీ ఎంత కష్టపడ్డదో మాకు తెలుసని.. అందుకోసమే మాల కులాన్ని కాపాడే బాధ్యత మాపై ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం (డిసెంబర్ 1) హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో పెద్ద ఎత్తున తలపెట్టిన మాలల సింహ గర్జన సభకు ఎమ్మెల్యే వినోద్ హాజయరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 2024, ఆగస్ట్ 1న తప్పుడు తీర్పు ఇచ్చిందని.. ఆ తీర్పును వ్యతిరేకించేందుకు మీరంతా ఇవాళ ఇక్కడికి వచ్చారని అన్నారు.
తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు ఎక్కువ దోచుకు తింటున్నారని విమర్శిస్తున్నారని.. మాలలు ఎవరిదేం దోచుకున్నారని ప్రశ్నించారు. మా నాన్న కాకా వెంకటస్వామి కూడా మాలల అభ్యున్నతి కోసం కృషి చేశారని.. ఆయన బాటలోనే మాలల హక్కుల కోసం మేం పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, పరేడ్ గ్రౌండ్స్ లో తలపెట్టిన మాలల సింహ గర్జన సభకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి జనం తండోపతండాలుగా తరలిరావడంతో పరేడ్ గ్రౌండ్స్ జనమయం అయ్యింది. ఈ సభకు మాజీ కేంద్ర మంత్రి పాశ్వాన్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, గడ్డం వంశీ, ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ మల్లు రవి, తదితరులు హాజరయ్యారు.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

- మొదటి పేజి తరువాయి
నాకు సంపూర్ణ విశ్వాసం కలిగింది. వాస్తవాల ప్రాతిపదికన మా ప్రభుత్వం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటోంది.

**25,35,964 మంది రైతులకు రూ.20,616.89 కోట్ల రుణమాఫీ**

2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి.. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో.. రూ.69 వేల కోట్ల అప్పులతో ఈ రాష్ట్రాన్ని కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ అందించింది. సరిగ్గా పదేళ్లు పూర్తి చేసుకొని.. కేసీఆర్ నుంచి కాంగ్రెస్ అధికారం చేపట్టే నాటికి రూ.7 లక్షల కోట్ల అప్పు.. ఆ అప్పునకు ప్రతి నెలా రూ.6,500 కోట్ల అసలు, మిత్తీ చెల్లించే పరిస్థితి నెలకొంది. కేసీఆర్ గత పదేళ్లలో చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పుల ప్రకారం.. ఏడాదికి రూ.6,500 కోట్ల అసలు, మిత్తీ కట్టే పరిస్థితి నుంచి.. కేసీఆర్ దిగిపోయే నాటికి ప్రతి నెలా రూ.6,500 కోట్ల అసలు, మిత్తీ చెల్లించే పరిస్థితి వచ్చింది. అయినా అధైర్యపడకుండా.. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. రైతుబంధు బకాయిలను చెల్లించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 25,35,964 మంది రైతులకు రూ.2 లక్షల వరకూ ఉన్న రూ.20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేశాం. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ ఎక్కడా ఇంత తక్కువ సమయంలో రూ.20,616 కోట్ల రుణమాఫీ చేయలేదు. గతంలో మా ప్రభుత్వం కూడా ఇంత పెద్దఎత్తున రుణమాఫీ చేయలేదు. దేశంలో ఇది గొప్ప రికార్డు. అయినా పదే పదే భారాస నాయకులు రుణమాఫీపై విమర్శలు చేస్తున్నారు. ఇది రైతులు గమనించరా? వాళ్లకు అర్థం కాదా?

**బ్యాంకులు తొలుత అన్ని రకాల రుణాల జాబితా పంపించాయి**

రైతులకు రుణమాఫీ చేస్తామని మేము ప్రకటించగానే.. బ్యాంకులు వారి వద్ద ఉన్న అన్ని రకాల రుణాల జాబితాను మాకు పంపించాయి. అవి సుమారు రూ.31 వేల కోట్ల వరకూ ఉన్నాయి. 2014-18 వరకూ ఉన్న బకాయిలు కూడా పంపించారు. వ్యవసాయ భూమిని పెట్టి.. ఇతర వ్యాపారాల కోసం రుణాలు తీసుకున్న వారి సమాచారం సైతం పంపించారు. మేము కటాఫ్ తేదీ పెట్టి.. విధి విధానాలను రూపొందించాక.. తప్పుడు సమాచారం ఇస్తే శిక్షలు తప్పవని చెప్పడంతో బ్యాంకులు వివరాలు సరిచేసి ఇచ్చాయి. ఇప్పటికీ ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే.. మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం. రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అయింది.
ఈ సీజన్‌లో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని మేము చెబితే.. కొందరు దీనిపై అపోహలు సృష్టించారు. గతంలో వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. కానీ మా ప్రభుత్వం మాత్రం సన్న వడ్లు పండించండి.. రూ.500 బోనస్ ఇస్తామని చెబుతోంది. ఇప్పటివరకు 31 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని మా ప్రభుత్వం సేకరించింది. సన్నాలకు రూ.500 బోనస్ కొనసాగుతుంది. తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్‌ఎంటీ వంటి వంగడాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ సన్నాలనే పండించాలని నేను రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణ ప్రజలు ఎక్కువగా తినే బియ్యం కూడా ఇవే. ఈ సన్న బియ్యాన్నే రేషన్‌గా ఇవ్వడంతో పాటు.. ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు ఈ బియ్యంతోనే భోజనం పెట్టాలని ఆలోచన చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలి. ఇప్పటివరకూ చేశాం. భవిష్యత్‌లో కొనసాగిస్తాం. కౌలు రైతులకు కూడా రూ.500 బోనస్ వస్తుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**మోదీ హామీలు, మా హామీలపై చర్చకు సిద్ధం**

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలను కొందరు విలేకరులు ప్రస్తావించగా.. సీఎం సమాధానమిస్తూ.. "కిషన్‌రెడ్డికి తెలంగాణతో ఏం సంబంధం? తాను గుజరాత్ గులామ్‌నని ఆయనే చెప్పారు. మాట్లాడటానికి ఆయనకు ఏం అర్హత ఉంది? వారికి ఒక్కటే నా సూచన. 2014, 2019, 2024లో నరేంద్రమోదీ ఇచ్చిన హామీలు.. మేనిఫెస్టో కాపీలు తీసుకొని చర్చకు రావాలి. వాళ్ల హామీలు, మా హామీలపై ప్రత్యేకంగా చర్చ పెట్టుకుందాం. మీతో చర్చకు మా మంత్రులు వస్తారు" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, మందుల సామేల్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టుపై వస్తున్న ప్రశ్నలకు
# జగన్ జవాబు చెప్పాలి

- కాకినాడ పోర్టులోకి జర్నలిస్టులనూ అనుమతించలేదు: నాదెండ్ల మనోహర్
- గత ప్రభుత్వంపై మండిపడ్డ మంత్రి
- ఐదేళ్ల పాటు పోర్టు నుంచి పీడీఎస్ బియ్యం ఎగుమతులు
- ఇందుకోసం దేశ భద్రతనూ రిస్క్ లో పెట్టారని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:పౌరసరఫరాల శాఖ ద్వారా పేదలకు ఇచ్చే బియ్యాన్ని గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు కాజేసి విదేశాలకు ఎగుమతి చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఐదేళ్ల పాటు కాకినాడ పోర్ట్ నుంచి ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగించారన్నారు. ఇందుకోసం పోర్టును గుప్పెట్లో పెట్టుకున్నారని, సామాన్యుల సంగతి పక్కన పెడితే జర్నలిస్టులనూ లోపలికి అనుమతించలేదని మంత్రి చెప్పారు. ఈమేరకు ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రేషన్ బియ్యం కోసం ప్రభుత్వం రూ.12,800 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే, కొంతమంది ఈ బియ్యాన్ని పేదలకు చేరనివ్వడంలేదని ఆరోపించారు.
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బియ్యం అక్రమ నిల్వలపై ఎక్కడికక్కడ దాడులు చేశామని మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ చివరి వారంలో కాకినాడలోని 13 గిడ్డంగులలో తనిఖీ చేసి 25 వేల టన్నుల రేషన్ బియ్యం నిల్వలను గుర్తించామని తెలిపారు. ఈ విషయంలో కాకినాడ పోర్టుపై ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మిగతా పోర్టుల కంటే కాకినాడ నుంచే గత ఐదేళ్లలో ఎక్కువ ఎగుమతులు జరిగాయని వివరించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించి కాకినాడ పోర్టుకు చేర్చారని, ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. కీలకమైన ఈ పోర్టులో సెక్యూరిటీ సిబ్బంది కేవలం 20 మంది మాత్రమేనని, అక్రమార్కుల కోసం గత ప్రభుత్వం దేశ భద్రతనూ రిస్క్ లో పెట్టిందని మండిపడ్డారు. కాకినాడ పోర్టు వెనక ఎవరున్నారు.. ఇక్కడ ఏ స్థాయిలో అక్రమార్కులు పాతుకుపోయారో ప్రజలకు తెలియజెప్పేందుకే పోర్టులో తనిఖీలు చేస్తున్నామని మంత్రి వివరించారు. కాకినాడ పోర్టులో స్మగ్లింగ్ మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఈ పోర్టుకు సంబంధించిన వాస్తవాలు తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల స్వయంగా పోర్టులో పర్యటించారని గుర్తుచేశారు. కాగా, కాకినాడ పోర్టులో జరిగిన అక్రమాలపై ద్వారంపూడి, కన్నబాబు గతంలో ఎందుకు మాట్లాడలేదని మంత్రి నాదెండ్ల ప్రశ్నించారు. పోర్టుకు సంబంధించిన ప్రశ్నలకు మాజీ సీఎం జగన్ జవాబు చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

# అలా జరిగితే సమాజం నశించిపోతుంది

- మొదటి పేజి తరువాయి
భాషలు కనుమరుగవుతాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం" అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

**రూ.295 కోసం ఏడేళ్లు పోరాడి.. బ్యాంక్‌కు గుణపాఠం చెప్పాడు**

1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తరవాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందిని కంటేనే పాతతరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

# బతికే ఉందాం.. మరో నలుగురిని బతికిద్దాం..

- మొదటి పేజి తరువాయి
తెలుగుదేశం కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో భావోద్వేగ పోస్టు చేశారు. అన్నా.. అన్నా.. అని పిలుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను తనకు ఆపద వస్తే ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు, ఐ మిస్ యూ అంటూ తన బాధను వ్యక్తపరిచారు. కష్టమేంటో కూడా అతడు చెప్పుకోలేదని లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఓ అన్నగా తానున్నానని.. వారికి అండగా ఉంటూ అన్ని బాధ్యతల్ని నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కష్టసుఖాలను పంచుకుందాం అంటూ కార్యకర్తలకు (%ఞూ%) లోకేశ్ పిలుపునిచ్చారు. సమస్యలను కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు.. ఎవరితోనైనా షేర్ చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని.. దయచేసి ఆత్మహత్య లాంటి తప్పుడు నిర్ణయాలు ఎవరూ తీసుకోవద్దని కోరారు.

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

- మొదటి పేజి తరువాయి
సహా పలువురు ఉన్నారు. చల్పాక అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్టు బృందం సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఇరు వర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

**మృతి చెందింది వీరే..**

మృతి చెందిన మావోయిస్టులను కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), ఎగొలాపు మల్లయ్య అలియస్ మధు (43), ముస్సాకి దేవల్ అలియస్ కరుణాకర్ (22), ముస్సాకి జమున (23), జైసింగ్ (25), కిషోర్ (22), కామేశ్ (23)గా గుర్తించినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. వారిని నుంచి రెండు ఏకే 47 రైఫిళ్లు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# ఢిల్లీలో శాంతిభద్రతలను గాలికి వదిలేసింది

ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజలను కాపాడాలని అడిగినందుకు కేంద్ర ప్రభుత్వం తనను టార్గెట్ చేసిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఢిల్లీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపిస్తుందని తాను భావించానని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించి చర్యలు చేపడతారని భావించా కానీ తననే టార్గెట్ చేస్తారని, ఇలా దాడులు చేపిస్తారని అనుకోలేదని మండిపడ్డారు. శనివారం సాయంత్రం మాలవీయ నగర్ లో పాదయాత్ర చేసిన కేజ్రీవాల్ పై ఓ వ్యక్తి దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే.చేతిలోని లిక్విడ్ ను కేజ్రీవాల్ పైకి విసిరాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసులు ఆ వ్యక్తిని విచారిస్తున్నారు. తాజాగా ఈ ఘటనను ప్రస్తావిస్తూ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాగా, వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కానీ కూటమిలోని ఇతర పార్టీలతో కానీ ఆప్ కలిసి పోటీ చేసే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించగా... అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని, ఆ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రయత్నం తాము చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని వివరించారు.

**కేజ్రీవాల్ కు మాత్రమే ఇలా జరుగుతుందేంటి?: బీజేపీ లీడర్ సెటైర్లు**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ పై శనివారం జరిగిన దాడిని, దీనిపై ఆయన కేంద్రంపై చేసిన ఆరోపణలను బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ ఖండించారు. కేజ్రీవాల్ కు మాత్రమే ఇలాంటి ఘటనలు జరుగుతాయి ఎందుకని అంటూ ఢిల్లీ వాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. మాలవీయ నగర్ లో కేజ్రీవాల్ పై జరిగిన లిక్విడ్ దాడి ఆప్ చేసిన స్టంట్ అని, ప్రజల్లో సింపతీ పొందేందుకు ఆ పార్టీ స్వయంగా ఈ ప్లాన్ చేసిందని సచ్ దేవ ఆరోపించారు. కేజ్రీవాల్ పై పోసింది నీళ్లే తప్ప ఆప్ నేతలు ఆరోపిస్తున్నట్లు స్పిరిట్ కాదని వివరించారు. ఈ విషయంపై పోలీసులు స్పష్టత ఇచ్చారని సచ్ దేవ గుర్తుచేశారు.

# 6 అబద్ధాలు, 66 మోసాలు.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల

దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు.
ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## ధర్మసాగర్ లోని బొడ్డు విల్సన్ సతీమణి సుమలత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన వల్లపు రెడ్డి రామ్ రెడ్డి.



**సి కె న్యూస్ డిసెంబర్ 1 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** స్థానిక ధర్మసాగర్ గ్రామం లో గత పది నెలల క్రితం బొడ్డు విల్సన్ . సతీమణి బొడ్డు సుమలత గత 15 రోజుల క్రితం ఇరువురు మరణించగా తల్లిదండ్రులను కోల్పోయిన ఆ ఇద్దరూ కుమారులకు చేయూతనందించడానికి నారాయణగిరి వాస్తవ్యులు ఎన్నారై వల్లపు రెడ్డి రామ్ రెడ్డి విచ్చేసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. ఈ ఆర్థిక సాయం అందించిన వారిలో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ సభ్యుడు బొడ్డు ప్రదీప్ కుమార్, ధర్మసాగర్ కో-ఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, బొడ్డు ప్రేమ్ రాజ్, కొట్టే యాదగిరి, మంద సైమన్, బొడ్డు కన్ని పాల్గొన్నారు.

## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం..

- సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం.
- 2 కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 01,** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 01న) కొత్తగూడెం లోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. ఆటలను ఏదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు, యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధుల కు అత్యంత సహాయకరంగా ఉంటుందన్నారు .ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

- భద్రాచలం ఎం ఈ ఓ రమ,




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,**

ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు "ప్రజా పాలన విజయోత్సవ " సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు రమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా ఉండాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయం, తరగని ఇంధన వనరులు మొదలైన వాటిని వినియోగించుకుని భారతదేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రప్రథమంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండి విద్యార్థులు విద్యలో 100% ఉత్తీర్ణత కి కృషి చేయాలని విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలని వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు.పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడి పశువుల పెంపకానికి చేయూత..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 01,** పాడి పశువుల పెంపకానికి మరింత చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో పివి నరసింహా రావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయల జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం అనేది కొంచెం కష్టమైన పని అయినప్పటికీ దాని ద్వారా లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఒకప్పుడు పాడి రైతులు పశువులను పెంచాలంటే తెల్లవారుజామున నుంచే మేత వేయటం పాలు పితకడం వంటి చాకిరీ ఉండేదని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మంది పాడి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా పాడి రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహాల ను అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు, మేత పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. కొంత అవగాహన రాహిత్యంతో రైతులు వీటిని సద్వినియొగం చేసుకోలేక పోతున్నారని అన్నారు. ఏదైనా మనం సాధించాలంటే అది సొంత ఊరిలోనే సాధించేలా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో స్థలాలు, గోపాల మిత్రులు అందుబాటులో ఉంటే అక్కడ పశు వైద్యశాల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాడి రైతులకు అనేక సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వర్తింపు చేస్తుందని అన్నారు. జిల్లాలో పాడి సంపదను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. పాడి రైతులు పశువులకు సంక్రమించే వివిధ రకాల జబ్బుల విషయంలో వెంటనే పసికట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్సలందించాలని చెప్పారు. పాడి పశువులకు ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో వాటిని మరింత విస్తరింపజేసేందు కు చర్యలు చేపడతామని తెలిపారు. పశు వైద్య శిబిరాల నిర్వహణతో మరింత అవగాహన కలుగుతుందని వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.పురేందర్, పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ కిషోర్, సహాయ సంచాలకులు సత్యప్రసాద్, రవీంద్రనాథ్ ఠాగూర్, యూనివర్సిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. కార్తీకమాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం "మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించ బడినది. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించ బడినవి. కార్తీకమాసం నెలరోజుల పాటు శ్రీ స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం మరియు సాయంత్రం ఆకాశదీపోత్సవం, దీపారాధన నిర్వహించ బడినది. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీ కుమారి ఆదేశముల మేరకు సిబ్బంది పర్యవేక్షించినారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం వనసమారాధన" కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,** భద్రాచలం పట్టణ పరిధిలోని రాజుపేట గ్రామం నందు నెలకొన్న మామిడి తోట నందు భద్రాచలం పరిసర ప్రాంతాలలోని విశ్వ బ్రాహ్మణలు, ఆయా సంఘం ఆధ్వర్యంలో "కార్తీక వనసమారాధన ఆత్మీయ కార్యక్రమం" ఏర్పాటు చేసుకున్న సందర్భంగా వారి ఆహ్వానము మేరకు ముఖ్య అతిథిగా హాజరై...తమ ఆత్మీయతను చాటుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.

## ప్రపంచ ఎయిడ్స్ డే




**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం, డిసెంబరు 1 , సి కె న్యూస్.** ఈరోజు గంగవరం మండల ప్రధాన వైద్యులు డాక్టర్ జె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ...ఎయిడ్స్ రహిత సమాజ నిర్మిద్దాం, ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గతంతో పోలిస్తే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పట్టాయని, ఎయిడ్స్ పై అవగాహన పెరగడంతో ,చికిత్స పొందేందుకు ధైర్యంగా ముందుకు వస్తున్నారని, ఒకప్పుడు హెచ్ఐవి పాజిటివ్ రోగులకు సిడి 4 కౌంటు 250 కి చేరితేనే మందులు వాడేవారని, ప్రస్తుతం పాజిటివ్ వచ్చిన అందరికీ %ూా=% మందులు వాడుతూ....జీవిత కాలాన్ని పొడిగించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎయిడ్స్ ను నిర్మూలించడానికి ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యులు జె శ్రీనివాసులు డాక్టర్ లహరి, సూపర్వైజర్ జ్యోతిశ్వర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక పోతున్న బిఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకుడు పల్లా అశోక్



**వేములపల్లి సీకే న్యూస్ డిసెంబర్ 01:** కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకుడు పళ్ళ అశోక్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు రాష్టంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ పార్టీ ఏనాడు కూడా పేదలకు మధ్యతరగతి ప్రజలకు నిరుద్యోగులకు,రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందీయకపోవడం పోగ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంవత్సరం కాలంలోనే రైతులకు,మహిళలకు,సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం ఇవన్నీ చూసి ఓర్వలేని వేములపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఏమి చేసిందని మహబూబ్ నగర్లో రైతు పండగ చేస్తున్నారని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు,రాష్ట్రంలో కెసిఆర్ లక్ష రూపాయలు పది సంవత్సరాల కాలం పాటు రుణమాఫీ చేయకపోవడంతో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన సంవత్సర లోపే రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు(18 వేల కోట్ల)రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే మొదటిసారి అని అన్నారు. ఆనాడు వరి వేస్తే ఉరి అన్న కెసిఆర్ మాటను ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి వరి వేస్తే ఉరికాదు అది ఒక పండగ అని రైతు పండించిన ప్రతి కింటాకు 500 బోనసిచ్చి రైతులను ఆదుకోవడం అలాగే నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం,మహిళలకు 500 రూపాయలకే వంట గ్యాస్ ని అందిస్తుండ డం,రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళకు ఫ్రీ బస్సు కల్పించడం,ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి10లక్షల వరకు పెంచడం మరియు విద్యకు వ్యవసాయానికి ఎంతో ప్రోత్సహకాలు అందిస్తుండడం ఇవన్నీ మండల బీఆర్ఎస్ నాయకులకు కనపడటం లేదని ఎద్దేవా చేశారు.ఇకపై కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఊరుకోమని ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం నిజ నిజాలు చెబుతామన్నారు

## రైతు పండుగ విజయవంతం పట్ల మంత్రి తుమ్మల కు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు.



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** తుమ్మల నివాసానికి వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన మహేష్ కుమార్ గౌడ్.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల స్వయంగా ఏర్పాట్లు పరిశీలిస్తూ స్టాల్స్ ఏర్పాటు తో పాటు రైతాంగం కు ఆదునిక సాగు పద్ధతులు యాంత్రీకరణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని, బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై రైతు భరోసా పై యావత్ తెలంగాణ కు స్పష్టత ఇచ్చారని ,రేవంత్ పాలనలో రైతు రాజ్యం గా మారిందని ఇలాంటి తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల లాంటి రైతు బిడ్డ ఆదర్శ రైతు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

తన నివాసానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి తుమ్మల శాలువా కప్పి స్వాగతం పలికారు.ఇరువురు నేతలు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

## వసతి గృహంలో శక్తి వనరులుఅవగాహన సదస్సు



**డిసెంబర్ 02 (సికే న్యూస్ ) చేగుంట** కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఈరోజు అనగా డిసెంబర్ 1 ఆదివారం నాడు నార్సింగి మండల కేంద్రంలో గల వసతి గృహంలో " తరగని శక్తి వనరులు (%=వఅవఝుఎశ్రీవ వఅవతీస్త్రఎ% ) అంశంపై %జుంయిఖఎ షతీఊఅఅస్త్ర% నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక %వీజుూ% మురళీ మోహన్ , ఎంపీడీఓ ఆనంద్ పరిశీలించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు స్వామి ,హాస్టల్ వార్డెన్ సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

● న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 01,**ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ ఆదివారం ఓల్డ్ డిపో కొత్తగూడెం నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాధని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైన అనుమానం ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎల్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ న్యాయవాది మెందు రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యూటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 1,**టీఎస్ యూటిఎఫ్ పినపాక మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు మణుగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్ .కృష్ణ ,జిల్లా కార్యదర్శి రాము హాజరైనారు ఎన్నికల అధికారిగా మల్లెల సత్యనారాయణ వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా బాబురావు, కార్యదర్శిగా బాలసాని రాంబాబుతో పాటుగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీఎస్ యుటిఎఫ్ సభ్యులు హాజరైనారు

# నేడు నిర్వహించే ప్రజా పాలన దినోత్సవంను విజయవంతం చేయండి

● కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 1,**డిసెంబర్ రెండో తేదీన నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవంను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం పిలుపునిచ్చారు. ఆదివారం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...డిసెంబర్ 2 న సోమవారం ( జివిఆర్ ఫంక్షన్ హాల్ ) జరిగే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1 సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేయుచున్నారని, కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, నవాతి శ్రీను, తోలేం అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 5న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● కరకగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



**సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం డిసెంబర్ 1,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిసెంబర్ 5న అనగా గురువారం రోజు మండల కేంద్రంలో జరిగే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1 సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేయుచున్నారని, కావున ఈ నెల 5న ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుతూ, ఈ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, ఉపసర్పంచ్ కోరం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి నేతాజీ, మండల నాయకులు భూక్య అర్జున్, బరపట్టి వెంకన్న, దెంచనాల రాజేంద్రప్రసాద్, వగలబోయిన శ్రీను, గాంధర్ల రామనాథం, జిమ్మిడి నవీన్, దుర్గం కన్నయ్య, సుతారి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బండ జగన్ మోహన్ రెడ్డి కి...

● అత్యంత ప్రతిష్టాత్మక “బెస్ట్ సర్వీస్ సొసైటీ” జాతీయ అవార్డు ప్రకటించిన బహుజన సాహిత్య అకాడమీ
● జగన్మోహన్ రెడ్డి కి పలువురి శుభాకాంక్షలు




**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 1,**మణుగూరు కు చెందిన శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వహకులు బండ జగన్మోహన్ రెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ (బి ఎస్ ఏ) వారు అత్యంత ప్రతిష్టాత్మక “బెస్ట్ సర్వీస్ సొసైటీ “జాతీయ అవార్డును ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని నాచారంలో బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఈ అవార్డును సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటిస్తూ ఆహ్వాన పత్రాన్ని జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్ సి, ఎస్ టీ, బీసీ మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, సామాజిక కార్యకర్తలకు , రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 15వ తేదీ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ ఐదవ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును రెడ్డికి అందజేయునట్లు ఆయన తెలిపారు. ఈ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ కు దేశవ్యాప్తంగా ఇరవై ఏడు రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతాని రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... బహుజన సాహిత్య అకాడమీ వారు తన సేవలను గుర్తించి ప్రత్యేకించి మణుగూరు సమీప గ్రామాలలోని వలస గొత్తి కోయల విద్యార్థులను, నిరుపేద గిరిజనుల గిరిజనేతరుల ,విద్యార్థిని విద్యార్థులను, బాల కార్మికులను చేరదీసి వారికి వసతి సౌకర్యంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి ప్రభుత్వ ప్రవేశ పరీక్షల ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించి వారి ఉన్నతికి పాటుపడుతున్న తన నిస్వార్ధ సేవలను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మక “బెస్ట్ సర్వీస్ సొసైటీ “ జాతీయ అవార్డును ప్రకటించిన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ జాతీయ అవార్డు తనలో ఆత్మస్థైర్యాన్ని, బాధ్యతలను మరింత పెంచిందని ఈ ప్రోత్సాహంతో చదువుకు దూరమైన మరి ఎంతోమంది పేద విద్యార్థులకు మరింత చేరువయ్యే విధంగా తన సేవలను మరింత విస్తృతపరిచే విధంగా వారి ఉన్నతికి శ్రీ విద్యాభ్యాస బృందం మరింత కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అవార్డును తన అమ్మానాన్నలకు అంకితం ఇస్తున్నట్లుగా జగన్మోహన్ రెడ్డి విలేకరులకు తెలిపారు. శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డికి “బెస్ట్ సర్వీస్ సొసైటీ” జాతీయ అవార్డు ప్రకటించడం పట్ల గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి సేవా సమితి సభ్యులు, సామాజిక కార్యకర్త సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఏజెన్సీ ప్రాంత వలస గొత్తి కోయల గిరిజనుల, నిరుపేదల బాల కార్మికుల జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగించేందుకు కృషి చేస్తున్న రెడ్డి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. సామాజిక సేవ కొరకు నిస్వార్ధంగా సేవలందిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారి సేవలను బహుజన సాహిత్య అకాడమీ వారు గుర్తించి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెడ్డికి చరవాణిలో శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఈ అవార్డుకు సంబంధించి ఆహ్వాన పత్రం అందజేసిన వారిలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణతో పాటు తెలంగాణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి, కోయిల తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న బోయ దేవేందర్

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) డిసెంబర్ 1:**చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ ఆదివారం ట్రాఫిక్ సిఐ మాతృమూర్తి దశదినకర్మ లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఆంగోతు శ్రీనివాస్ నాయక్, సందెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా నుంచి ఖమ్మం జిల్లా విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు ఎంపీ విశేష కృషి..

● ఇప్పటికే..ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి
● అమెరికా చికాగోలోని కాన్సులేట్ కార్యాలయం ద్వారా..వేగిర%శీ
● ఎన్ఆర్ఐ, తానా విభాగాలతో సంప్రదింపులు



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. అనే ఎంఎస్ విద్యార్థి దుర్మరణం చెందగా.. అతడి మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. భారత కాలమాన%శీ% ప్రకారం శనివారం తెల్లవారుజామున దు%శీ%డగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని.. ఎంపీ సత్వరమే స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ సూచనతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. అమెరికాలోని భారత రాయబార కార్యాలయ( ఇండియన్ హై కమిషన్ ) అధికారులతో సంప్రదించారు. వీలైనంత త్వరగా.. సాయి తేజ మృతదేహాన్ని భారత్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే.. ఎన్ఆర్ఐ విభాగం ద్వారా, ఉత్తర అమెరికా తెలుగు సంఘం( తానా) ద్వారా కూడా.. ఎంపీ రఘురాం రెడ్డి అమెరికాలో వేగంగా చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. శనివారం, ఆదివారం అమెరికాలో వారాంతపు సెలవులు ఉన్నప్పటికీ.. మానవీయ కోణంలో.. జాప్యం లేకుండా వీలైనంత త్వరగా సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేలా.. రెండు రోజులుగా కృషి చేస్తున్నారు. మృతుడి తండ్రి.. నూకారపు కోటేశ్వరరావు తో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఇప్పటికే ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎంపీ రఘురాం రెడ్డి అభయమిచ్చారు.

# రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రభుత్వం వెంటనే అందించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊకే శేఖర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజారా గ్రామం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ అండ్ గార్డెన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో డీలర్ల అత్యవసర కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఊకే శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా డీలర్లకు తూకము 50 కేజీల గాను 48 కేజీలు 46 కేజీలు రావడం వల్ల డీలర్లు చాలా నష్టపోతున్నారని వాదించారు, డీలర్లకు గౌరవ వేతనం ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. మరియు ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద ఈ నెల చివరిలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల అధ్యక్షులు అందరూ పాల్గొని చర్చించారు దీనికి అందరూ డీలర్లు సానుకూలంగా స్పందిస్తూ ముందుకు రావడం జరుగుతుంది అని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందించాలి.

● సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,**
స్థానిక సిఐటియు కార్యాలయం లో ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ. గత అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసే దాంట్లో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేక పోతున్నారని అన్నారు. లేబర్ ఆఫీసర్లకు గతంలో లాగా సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కేటాయించి నటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవన నిర్మాణ కార్మికుల కి అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికుల తో ఆందోళనలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్యా ప్రవీణ్ నాయక్ కు ఘన నివాళి



సి కె న్యూస్ ప్రతినిధి

మలి దశ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, మా నీళు ్ళ, మా నిధులు మాకే కావాలని కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నడుం బిగించి దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు లాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని అసువులు బాసిన భూక్య ప్రవీణ్ నాయక్ త్యాగాన్ని గుర్తుచేసుకున్నారు

2009 సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత గౌరవ కల్వకుంట్ల చంద్ర శేఖర్ గారు తెలంగాణ సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష ను మొదలు పెట్టడం జరిగింది. దాంతో ఉలిక్కిపడిన అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దానిని అణిచి వేయడానికి కల్వకుంట చంద్ర శేఖర్ రావు గారిని దీక్ష స్థలం నుండి అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించడం జరిగింది.

అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా సాధనకు అడుగడుగున అడ్డుపడుతున్న తీరును చూసి తీవ్ర కలత చెంది తన చావుతోనైన రాష్ట్రం సిద్ధించాలని పూనుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామం గొప తండకు చెందిన భూక్య ప్రవీణ్ నాయక్ ఆత్మర్పణ బలిదానం చేసుకొని అసువులు బాయడం జరిగింది. దీనితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ప్రజలందరూ రోడ్లమీడికి వచ్చి తమ నిరసన గళంను వినిపించి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం మొదలుపెట్టడం జరిగింది. అయన త్యాగానికి గుర్తుచేసుకొని మలి దశ తెలంగాణ ఉద్యమానికి తన చావుతో ఊపిరి పోసిన రోజును యాది చేసుకొని నేడు లంబాడీల ఐక్యవేడిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళిలు అర్పించడం జరిగింది...

అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ చేసిన త్యాగనికి గుర్తుచేసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక బంజారా బిడ్డగా ఒక తెలంగాణ బిడ్డగా ఆయన కలలు కన్నా తెలంగాణ ఇంకా ఈ రాష్ట్రంలో రాలేదని మేము భావిస్తున్నమన్నారు... అప్పటి ఆంధ్ర పెత్తందారుల చేతుల నుంచి రెడ్డి దొరలు, వెలమ దొరల చేతిలో బందీ అయిందన్నారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి పల్లె ప్రకృతి వనాలు, హరితహారాల పేరిట, రైతు వేదికల పేరిట,, ప్రాజెక్టుల పేరు మీద, పరిశ్రమల పేరు మీద ఇతర కారణాలను భుచిగా చూపించి గిరిజన బంజారా వ్యవసాయ రైతుల భూములను లాక్కొవడం జరిగింది.. ఉన్న కొద్దీ భూమి కూడా ప్రభుత్వం లాక్కోవడంతో పొట్టతిప్పల కోసం కట్టుబట్టలతో పెద్దపెద్ద పట్టణాలకు వలస వెళ్లి అడ్డ కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు

అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు మాట్లాడుతూ యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ లాంటి పరిశ్రమలు పెట్టి ఎంతోమందిని నిరాశ్రయులను చేసి వారి భూమిని తీసుకుని ఇప్పటికి పది సంవత్సరాలు అవుతున్న వారికి సరిగ్గా ఇండ్లు కట్టించలేని పరిస్థితి అలాగే భూములు కోల్పోయిన రైతులకు ఇంకా పరిహారం ఇంకా అందకపోవడం అలాగే వారికి ఇస్తానన్న ఉద్యోగాలు ఇంకా నియామక పత్రాలు ఇవ్వకపోవడం అలాగే వారి అభివృద్ధికి కేటాయించిన డబ్బులు దారి మల్లడం మనం చూస్తూ ఉన్నాం ఇప్పటికైనా వాటిపైన సరియైన విచారణ జరిపి ఈ నిర్వాసితుల పేరిట అభివృద్ధికి వాడాల్సిన నిధులను దేనికైనా మళ్లించి ఉంటే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ , మండల కో-ఆర్డినేటర్ గుగులోత్ దేవేందర్ నాయక్, మండల ఇంఛార్జి దేవేందర్ నాయక్, జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గుగులోత్ బాసు నాయక్, మండల జాయింట్ సెక్రెటరీ ధరావత్ రాజేష్ నాయక్ నాయక్, మండల స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ వెంకటేష్ నాయక్, గ్రామ స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# TJS లోకి 25 కుటుంబాల చేరిక..

- ఖమ్మం 2 వ డివిజన్ యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్ రావు..
- %జ%ో పార్టీలోకి పెద్దయెత్తున యువత చేరిక పట్ల పార్టీ నేతలు గోపగాని శంకర్ రావు, %ణతీ%. సయ్యద్ అజీమ్ లు హర్షం.



సికె న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 01...

తెలంగాణ జన సమితి పార్టీలోకి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల రెండవ డివిజన్లో వివిధ పార్టీల నుంచి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరారు.. టీజేఎస్ పార్టీ నగర బాధ్యులు డాక్టర్ సయ్యద్ అజీమ్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు పార్టీలో చేరాయి.. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్ రావు నేతృత్వంలో పార్టీలో చేరిన యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈసందర్భంగా గోపగాని శంకర్ రావు మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కోదండ రామ్ సార్ తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్ గా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడి సబ్బండ వర్గాలను ఎందరో మేధావులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన

మహోన్నత వ్యక్తి, శక్తి , పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అని టీజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు... సీఎం రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ కోదండ రామ్ కు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి ఆదరించారని, అందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అదేవిధంగా విద్యావంతులైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ కు విద్యాశాఖ మంత్రి పదవి అందించాలని ఆయన ఆకాంక్షించారు.లి పార్టీలో చేరిన యువతతో యువజన %ఒజీ%జిల్లా అధ్యక్షులు భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగం కలిపి%శీ%చాలని కోరుతూ తెలంగాణా ఉద్యమకారుడు దివంగత శ్రీకాంత్ చారి పేరుతో పోస్టర్ ను గోపగాని శంకర్ రావ్, డాక్టర్ సయ్యద్ అజీమ్ లు ఆవిష్కరించారు..

# కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట...

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్



పెబ్బేరు డిసెంబర్01 (సి కే న్యూస్)

కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే టీడీపీ సభ్యత్వ నమోదు లక్ష్యమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పెబ్బేరు మండలంలోని రంగాపురం పాత పల్లి గ్రామాలలో క్రియాశీలక టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి విశేష స్పందన లభిస్తుందని,టీడీపీకి ఎప్పుడూ కార్యకర్తలే బలమన్నారు.ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు.పార్టీ సభ్యత్వాన్ని వాట్సాప్, టీడీపీ యాప్, టెలిగ్రామ్ ద్వారా రూ.100 చెల్లించి పొందవచ్చన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పేదలకు మహిళలకు వృద్ధులకు అనేక సంక్షేమ ఫలాలు అందించారని గుర్తు చేశారు రాష్ట్ర విభజనతో తెలంగాణలోని పేద వర్గాలు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖమ్మం నగరంలో విశ్వబ్రాహ్మణ వనసమారాదన మహోత్సవం విజయవంతం



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగరంలో ఆదివారం రోజున విశ్వబ్రాహ్మణ వనసమారాదన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తీక వనసమరాదన కార్యక్రమం అత్యంత ఆహ్లాదకర వాతావరణం లో వుత్సాహభరితంగా పొదిలి వెంకటేశ్వర్లు మామిడి తోటలో కనీవినీ ఎరగని రీతిలో మహిళల సాంప్రదాయ పూజా కార్యక్రమాలతో సాంస్కృతిక , పిల్లల ఆటపాటలతో ఆనంద భరితంగా జరిగినది . మొదటగా విశ్వకర్మ జెండా ఆవిష్కరణ సంఘం రాష్ట్ర కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి ఆవిష్కరించారు . గాయత్రి విశ్వకర్మ , శివ లింగానికి అర్చన పూజా కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదనమోహన్ మరియు హాజరైన విశ్వబ్రాహ్మణ దంపతులు నిర్వహించారు . ఈ సందర్భంగా నిర్వహించిన సభాకార్యక్రమానికి సభాధ్యక్షులుగా వనసమరాదన కమిటీ చైర్మన్ విశ్వనాథుల పాపాచారి , కో చైర్మన్ విజయగిరి సదానంద చారి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు . ప్రారంభ ఉపన్యాసాన్ని సంఘ అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు చేస్తూ హాజరైన సభ్యులకు , అతిథులకు స్వాగతం తెలియచేస్తూ ఐక్యంగా వుండాలని కోరారు . నగర అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు మాట్లాడుతూ సంగీయులు అంతా తమ తమ సహకారానికి అందించినందుకు వివిధ సంఘాల అధ్యక్షులకు నాయకులకు , శ్రమించి విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలియచేసారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు తరపున శ్రీ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై వనసమారాదన కు హాజరైన సభ్యులను చూసి హాజరైన విశ్వబ్రాహ్మణుల సంఖ్యను చూసి నగరంలో ఇంతమంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ ఖమ్మం నగరంలో విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిమిత్తం స్థలాన్ని మంత్రి ద్వారా ఇప్పించేలా కృషి చేస్తానని అదేవిధంగా విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ ను విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ గా ఏర్పాటుచేసి నిధులు కేటాయించేలా మంత్రి ద్వారా ప్రయత్నిస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వెగ్గలం శ్రీనివాసరావు , ఇనుగుర్తి వెంకటేశ్వర్లు , జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోమేశ్వర చారి , కోశాధికారి వెగ్గలం వెంకటేశ్వర్లు , నగర ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు , కొమరగిరి రామాచారి , అర్చక పురోహిత సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నర్సింహాచారి , జిల్లా అధ్యక్షులు పరిపూర్ణ చారి , కన్నోజు సువర్ణ ప్రసాదు , బాణాల వీర బ్రహ్మాచారి , చెన్నోజు పుల్లయ్య , దోనూజు పాపయ్య చారి , శ్రీనివాస్ చారి , స్వర్ణకార సంఘం నగర అధ్యక్షులు కదలి పరబ్రహ్మం బాణాల లక్ష్మణ్ , తుంపాల కృష్ణమోహన్ , నాగార్జునపు బ్రహ్మం కాసాని బ్రహ్మం , మామిళ్లపల్లి నాగేశ్వరరావు , కవయిత్రి బోగోజు సునంద తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో హాజరైన సభ్యుల పేర్లనమోదు కార్యక్రమం మామిళ్లపల్లి నాగేశ్వరరావు , శర్మ ఆధ్వర్యంలో జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పత్రిక విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు విశ్వనాథుల పాపాచారి , విజయగిరి సదానందా చారి ధన్యవాదాలు తెలియజేశారు .

# కుల మతాలను వాడుకొని ప్రజలను విభజిస్తున్నారు

- కులమత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనటం నేరం
- మాస్ లైన్ జనబోజనాలలో వక్తలు
- జన భోజనాలో
- అంచనాకు మించి పాల్గొన్న ప్రజలు
- జన భోజనాలను అపురూపంగా ఆదరించిన ఖమ్మం ప్రజలు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:

ప్రత్యామ్నాయ సంస్కృతి పెంపొందించేందుకు సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖమ్మంలో మలీదు జగన్ మామిడి తోటలో జరిగిన కుల మతాతీత జన భోజనాలను జయప్రదంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వక్తలు మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి %ూ% రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య మాజీ మావోయిస్టు జంపన్న స్వర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్వర్శ భాస్కర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల మతాలు వైరుధ్యాలను పెంచి రాజకీయ పబ్బం పొందేందుకు కులమతాలను నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా అశేష ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చైతన్యమైతే పాలకుల ఆటలు సాగవు కనుక ప్రజల మధ్య తప్పుడు చరిత్రను సాంస్కృతిని సమాజ సమాజం ఆమోదించని సనాతన ధర్మాలను పెంపొందిస్తున్నారని వారు అన్నారు అన్నం మెతుకులపై కులాన్ని అంటించి రాజకీయ లబ్ధి పొందేందుకు కుల భోజనాలను పెంపొందిస్తున్నారని వారు రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాలు ఎలా పాల్గొంటారు అని వారు ప్రశ్నించారు కులభోజనాలకు పోవడం ఘనంగా చాలామంది భావిస్తున్నారని ఆ బాబా జానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై



ఉందని అన్నారు మనువాదం పెచ్చరుతున్న ఈ సమాజంలో ప్రజలు ఐక్యతను ప్రదర్శించాలని వక్తలు పిలుపునిచ్చారు ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఖమ్మం ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి తెలంగాణ ప్రజలు ఖమ్మం గుమ్మం వైపు చూస్తున్నారని ఈ సాంస్కృతిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రయత్నించాలని వారు కోరారు

జన భోజనాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు ఆడి పాడిన రంజింప చేశారు.వక్తలు జన భోజనాలను ఇంత ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులని అభినందించారు

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కొల్లేటి నాగేశ్వరరావు శోభ కే శ్రీనివాస్ తేజ రాకేష్ మంగతాయ్ లక్ష్మణ్ హనుమంతరావు ఆజాద్ వెంకటేష్ లక్ష్మణ్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు ధరణి కృష్ణ లెనిన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# పూర్తిగా చదవాలి క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి- డాక్టర్ కబీర్ సిద్ధికి




సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం డిసెంబర్ 1 : మెడికో ప్రపంచంలో నూతనంగా మొదటి సంవత్సరం ప్రవేశంతో వస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాల సబ్జెక్టు ఇతర వైద్య సంబంధిత ఆర్టికల్స్ ను పూర్తిగా చదవాలని వాటిని క్షుణంగా అర్థం చేసుకోవాలని డేర్ ( డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కబీర్ సిద్ధికి అన్నారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) హాలులో డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికోస్ ఫర్ సర్వీస్ అండ్ అకాడమిక్స్ సంస్థల ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నా విద్యార్థినీ విద్యార్థులకు ఎలా చదవాలి ఏదీ చదవాలి వాటిని ఎలా గుర్తు పెట్టుకోవాలి కేవలం పాఠ్య పుస్తకాలేనా ఇందులో దేనిని ప్రాముఖ్యతను ఇవ్వాలి అనే తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. కబీర్ సిద్ధికి తొలుత మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాల తో పాటు ఇతర వైద్య సంబంధిత పుస్తకాలను పూర్తిగా చదవాలని వాటిని క్షుణంగా అర్థం చేసుకోవాలని తద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రోజుకి ఎన్నిసార్లు చదవాలి ఎన్ని పుస్తకాలు చదవాలి అనేది విషయానికి సంబంధించి ఎలాంటి నీయమ నిబంధనలు లేవని మనం నిత్యం అప్డేట్ కావాలి అంటే నిత్యం విద్యార్థి లాగానే నేర్చుకుంటూ ఉండాలని సూచించారు. అనంతరం ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ వైద్య విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే ముఖ్యమైన సలహా ఏమిటంటే చదువుతోపాటు కొన్ని విషయాలను నేర్చుకోవాలి మరియు మనుషుల సైకాలజీ ని కూడా అర్థం చేసుకోవాలని కోరారు.

డేర్ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ . నైమా సుల్తానా మాట్లాడుతూ మన విశ్వాసాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఐహిక , దైవిక అంశాల సమన్వయంతో వైద్య విద్యను అభ్యాసించాలని పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం నూతన వైద్య విద్యార్థినులకు విద్యార్థులకు ఘనంగా సన్మానించి , సంస్థ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికోస్ ఫర్ సర్వీస్ అండ్ అకాడమిక్స్ హైదరాబాదు అధ్యక్షులు డాక్టర్ మేరజుద్దిన్ డేర్ హైదరాబాదు సెక్రటరి డాక్టర్ ఉసామా డేర్ ఖమ్మం ఉపాధ్యక్షులు డాక్టర్ ముష్తాఖ్ అహ్మద్ , డాక్టర్ ఆరిఫ్, సెక్రటరిస్ డాక్టర్ షెక్ ఫయాజ్, డాక్టర్ గులాం షరీఫ్ , ట్రెజరర్ డాక్టర్ మన్సూర్ ఇలాహి , డాక్టర్ ముక్తార్ అహ్మద్ , మహిళా విభాగం సెక్రటరి డాక్టర్ ఆమిరా, షమా ఫిర్దౌస్ ,డాక్టర్ అరషితా , నహిదా సదఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

- ప్రజా పాలన ప్రజా విదేశాలలో భాగంగా ఖమ్మంలో 2 కె రన్...
- %ఢూ% సునీల్ రెడ్డి..



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:రేవంత్ రెడ్డి సర్కారు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.. ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి అన్నారు..ఆదివారం ఉదయం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం వద్ద నుంచి మొదలుకొని జడ్పీ సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుంచి తిరిగి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలిని జిల్లా క్రీడా అధికారి ప్రారంభించి మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడలకు క్రీడలకు ప్రాధాన్యత పెరిగిందని స్పోర్ట్స్ హబ్ గా త్వరలో ఖమ్మం కానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు...

# NRI పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం - వన సమారాధన






సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న %చీ=×% పేరెంట్స్ అసోసియేషన్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ తాత మధు అన్నారు.

ఆదివారం %చీ=×% పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరి మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం – వన సమారాధన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కానూరి హిమబిందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియా నుండి విదేశాలకు చదువు, ఉద్యోగాల రీత్యా వెళ్లేవారికి సలహాలు, సూచనలు చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఏర్పడిందని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బత్తినేని నీరజ, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ హనుమంతరావు, సహాయ కార్యదర్శులు వై.శ్రీనివాస రావు, పి.రాధాకృష్ణ, ట్రజరర్ ఎస్.నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, ఎం.స్వరూప రాణి, పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 1:షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలలోని రాయికల్ గ్రామంలోనీ లింగం గురుస్వామి మూడవసారి శబరిమల పాదయాత్ర దిగ్విజయంగా ముగించుకొని వచ్చిన శుభసందర్భంగా తన ఇంటి వద్ద మల్లేష్ గురు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొనడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం కి హాజరైన తన మిత్రులను లింగంస్వామి సన్మానం జరిగింది.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 21 ఏళ్ల తర్వాత కలిసిన పదవ తరగతి విద్యార్థులు
- గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



నర్సింహులపేట,సికె న్యూస్ ప్రతినిధి:నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. నర్సింహులపేట ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరం లో విద్యను అభ్యసించిన పదవ తరగతి పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను ,
మల్లారెడ్డి సార్, సోమిరెడ్డి, యల్లా రెడ్డి ,
రవిశంకర్ , విష్ణువర్ధన్ రావు ,శ్రీనివాస్
బుచ్చిరెడ్డి,అన్వర్,ఇరగాని బిక్షం , సునీళ్ళ శ్రీనివాస్ , అటెండర్ ఇద్దయ్య లను జ్ఞాపిక మరియు
శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 21ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హెూదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పదవ తరగతి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా రజక వనమహోత్సవం





- వేలాదిగా తరలి వచ్చిన రజకులు
- ఐకమత్యంతో ముందుకు సాగుదాం
- ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య , జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని గుడికందుల జ్యోతి,
- తుపాకుల ఎలగొండ స్వామి ,పంతంగి వెంకటేశ్వర్లు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం లోని గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో రజకవన సమారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. తొలుత రజకుల ఆరాధ్యదైవం మాడెలయ్య స్వామీకి పూజలు చేశారు. అనంతరం పోరాటాయోధురాలు చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో 10 వేలమంది రజకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ రజకులు సామాజికాంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. రజకుల కోసం ఖమ్మంలో భవనం ఏర్పాటు చేసుకోవాలని, దాని సంబంధించి తాను సహకరిస్తానని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు నిధులతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని తాను అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి మాట్లాడుతూ రజకులు అంటేనే వెనకబడిన జాతీ అని అన్నారు. సమాజంలో ఎస్సీ ఎస్టీలకు ఏదైతే ప్రాధాన్యతుందో అదే
ప్రాథమిక తమకి కూడా ఉందని, ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ ఉందని, మనకు సంబంధించి ఎటువంటి చట్టాలు లేవని అన్నారు చాకలమ్మ రాలేదా అని అన్న కూడా మనం తలదించుకొని వెళ్తున్నామని అలాంటి పేర్లతో ఎందుకు పిలుస్తున్నారని అనలేకపోతున్నామని పెద్దలందరూ గమనించి ఇటీవల ఖమ్మం వచ్చిన బీసీ కమిషన్కు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఐక్యంగా ఉండాలని, సమాజంలో రజకులను వివక్షకు గాని వెలివేతగాని గురి చేస్తే అందరం సంఘటనంగా ఎదుర్కోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కునికి పుచ్చుకొని ఎప్పటికీ కూడా పోరాట స్ఫూర్తి రావడంలేదని ఆమె ముసలితనంలో కూడా పోరాటస్ఫూర్తిని కనబరిచిందని మనం అందరం కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మన జాతి కోసం పోరాడాలని అన్నారు. మనలో ఐక్యత లేదని కనిపిస్తుంది దయచేసి అందరం ఐక్యంగా ఉండాలని కోరారు మన వెనుకబాడుతనానికి ప్రధానమైన కారణం చదవని అందరం చదువుకోవాలని అన్నారు. చదువుకుంటేనే ఆర్థికంగా కూడా నిలవగలమని అన్నారు. రాజకీయంగా కూడా తాము వెనకబడి ఉన్నామని కుటుంబం నుంచి ప్రతి ఒక్కరు కూడా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వం అందించే పథకాలను సంయోగం చేసుకొని ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం బీసీలకు గురుకుల ఏర్పాటు చేసిందని గురుకులాల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇప్పటికైనా అందరూ ఐక్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక సంఘం నాయకులు,ముదిగొండ సోసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతూ రజకులు ఐకమత్యం తో ముందుకు సాగాలని ఆయన అన్నారు. రజక సంఘం నాయకులు ,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని రజకుటం మాతో నా కృత కుటుంబాలు వ్యాపార కుటుంబాలు ఉద్యోగ కుటుంబాలు అన్ని కూడా ఒక వేదికపై జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మనం ఇంకా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వహణ కమిటీని అభినందించారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రజకుల కార్తీక వన సమారాధన గౌరవ సలహాదారులు తంగెళ్ళపల్లి శ్రీనివాస్, కమిటీ జిల్లా అధ్యక్షులు కణతాల నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పంతంగి రవికుమార్, వట్టి కోట దర్గయ్య, మణిగ కోటేశ్వరరావు, చట్టు మంగ, రేగముడి రామకృష్ణ, కొత్తపల్లి పుష్ప, కొలిపాక వెంకట్, గుడి కందుల వెంకన్న, పగిళ్ల బుచ్చిబాబు, కొండపల్లి రాంబాబు, తుపాకుల మధు, సుంకేసుల వెంకటేశ్వర్లు ,నేరెళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్ల సమస్యలను పరిష్కరించండి.

### ఏఐటియుసి నాయకురాలు సీతామహాలక్ష్మి




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమ్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు, స్కావెంజర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. స్వీపర్లు, స్కావెంజర్ల సమావేశం ఆదివారం మీరాబీ అధ్యక్షతన స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ వేతనాలు సరిగ్గా రావడం లేదని కొన్ని పాఠశాలల్లో సగం వేతనం ఫినాయిల్, ఇతర మెటీరియల్ కొనుగోలు చేసేందుకు ప్రధానోపాధ్యాయులు మినహాయించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. పిల్లల సంఖ్యకు సరిపడ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రామ సంచాయతీ స్వీపర్లకు ఏడాది కాలంగా వేతనాలు చెల్లించడం లేదని బాకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. 30 మంది విద్యార్థులు ఉంటే మూడు వేలు, 30 నుంచి 100 మంది ఉంటే ఆరువేలు, 100 నుంచి 250 ఉంటే ఎనిమిది వేలు, 500 మంది ఉంటే 12 వేలు, ఆపై ఉంటే 10వేలు, 20వేలు ఇవ్వాలని నిబంధనలో ఉన్న ప్రధానోపాధ్యాయులు అమలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో చైర్మన్లను ఏర్పాటు చేశారని రాజకీయాలు అడ్డుపెట్టుకుని కొంత మంది స్వీపర్లను కొలగించాలని చూస్తున్నారని ఆమె తెలిపారు. స్వీపర్ల వేతనాలు బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని లేని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆదిలక్ష్మి, దేవా, గౌస్, పుల్లారావు, సుజాత, రామస్వామి, ముంతాజ్. అన్నపూర్ణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# దూం దాం గా ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం....





- ఏడాది కాలం ప్రజా ప్రభుత్వ విజయాలపై కళా ప్రదర్శనలు
- ఆరు గ్యారంటీలతో అభివృద్ధికి బాటలు
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన
- ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో ఆకట్టుకున్న అంతడుపుల నాగరాజు బృందం నాటక, గేయ, నృత్య కళా ప్రదర్శనలు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -01:
ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విజయోత్సవాలు తెలియజేస్తూ నిర్వహించిన నాటక, నృత్య కళాప్రదర్శనలు దుం దాం గా కొనసాగి ఆకట్టుకున్నాయి.
ఆదివారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండల కేంద్రం నాయుడుపేట చౌరస్తాలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.
ఆరు గ్యారంటీ లతో అభివృద్ధికి బాటలు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన వచ్చిందని, సింగరేణి బొగ్గు అగ్గి మాది, ప్రభుత్వం వచ్చిన వెంటనే కొలవుల జాతర వచ్చింది, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలకు మద్దతు ధర, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, వచ్చింది వచ్చింది పల్లెలకు పండుగ సందడి, మా తెలంగాణ కోటి రతనాల వీణ, జై తెలంగాణ అని ఏడాది కాలంలో ప్రజా ప్రభుత్వవిజయాలను తెలియజేస్తూ అంతడుపుల నాగరాజు సారథ్యంలో నాటక, గేయ రూపంలో ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
అంతకుముందు సాంస్కృతిక సారథి కళాకారులచే తెలంగాణలో రైతే రాజు అయ్యే, రైతుల నేస్తం మన రేవంత్ అన్న అని పాడిన గేయం అందరిని ఆకట్టుకున్నది.
ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి/మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ఎం.పి.డి. ఓ. కుమార్, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సురభి జ్యోతి ఈ డ్రెస్‌లో బోల్డ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది

# ఘాటైన లుక్కులో గోల్డెన్ బ్యూటీ!



తెలుగు టెలివిజన్ రంగానికి సీరియల్స్ ద్వారా పరిచయం అయిన జ్యోతి పూర్వజ్ తన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందింది. గుప్పెడంత మనసు సీరియల్‌లో తల్లి పాత్ర పోషించినప్పటికీ, ఆ పాత్ర అనంతరం గ్లామర్ వైపు యూ టర్న్ తీసుకుంది. ప్రస్తుతం జ్యోతి పూర్వజ్ తన కొత్త ప్రాజెక్ట్‌లు, గ్లామర్ ఫోటోలతో సోషల్ మీడియా లో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. ఇటీవల, గోల్డ్ గౌన్‌లో దిగిన ఫోటోలు సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను గణనీయంగా పెంచాయి.జ్యోతి పూర్వజ్ తన అందంతో నెటిజన్లను ఆకట్టుకుంటూ, కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తోంది. ఈ ఫోటోలో ఆమె బోల్డ్ లుక్, సొగసైన గోల్డ్ గౌన్, మెడలో హారం ఆమె అందాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. గ్లామర్‌ను పెంచుతూ, తన వ్యక్తిత్వాన్ని దృఢంగా ప్రదర్శిస్తూ, జ్యోతి పూర్వజ్ ఎక్కడా తగ్గలేదు. “బోల్డ్ స్పిరిట్ ర్యాప్డ్ ఇన్ గోల్డ్” అనే క్యాప్షన్ ఆమె స్టైల్‌కు సరైన నిర్వచనంగా నిలిచింది. గోల్డ్ కలర్ డ్రెస్ ఆమె స్కిన్ టోన్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ కావడంతో, ఫోటోకు ఎక్స్‌ట్రా ఆకర్షణ తీసుకువచ్చింది. జ్యోతి పూర్వజ్ ప్రస్తుతం మూడు నుంచి నాలుగు ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉంది. 'ఏ మాస్టర్ పీస్' అనే సూపర్ హీరో సినిమా విడుదలకు సిద్ధంగా ఉండగా, భర్త సుకు పూర్వజ్ దర్శకత్వంలోనే మరో సినిమా షూటింగ్ దశలో ఉంది. ఇవి కాకుండా ఆమె చేతిలో మరికొన్ని ప్రాజెక్ట్స్ కూడా ఉన్నాయి. జ్యోతి తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు తన గ్లామర్ షోను కూడా స్ట్రాటజీగా ఉపయోగించుకుంటోంది. ఎప్పటికప్పుడు ఫిట్‌నెస్ మంత్రతో స్లిమ్‌గా కనిపిస్తూ, గ్లామర్‌తో పాటు నటనలోనూ ఎక్స్‌పర్ట్‌గా ఎదగాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తోంది. సోషల్ మీడియాలో ఆమె ఫాలోయింగ్ రోజురోజుకూ పెరుగుతోంది. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు పోస్ట్ చేస్తూ, గ్లామర్‌ను మరో మెట్టు ఎక్కిస్తోంది. ఇటువంటి ఫోటోలు మాత్రమే కాకుండా, ఆమెను లేడీ సూపర్ స్టార్‌గా చూడాలనే అభిమానుల ఆశలను మరింత పెంచుతున్నాయి. జ్యోతి పూర్వజ్ తన బోల్డ్ లుక్స్‌తో పాటు సినిమాల్లో ప్రత్యేకమైన పాత్రలతో తనకంటూ ఒక శైలిని సృష్టిస్తోంది. ఇక టాలీవుడ్‌లో మరింత గుర్తింపు పొందేందుకు ఆమెకు మంచి ప్రాజెక్ట్‌లు రావాలని అభిమానులు ఎదురు చూస్తున్నారు.



ప్రగ్యా జైస్వాల్ ఈ డ్రెస్‌తో తన స్టైల్‌ని చూపించింది

# శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా?



స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ గురించి అందరికీ తెలిసిందే. విలక్షణ నటుడు కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మొదట్లో సింగింగ్ లో తన టాలెంట్ ను నిరూపించుకున్న అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా సత్తా చాటుతున్నారు. తెలుగులో పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమాలో శ్రుతి హాసన్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వచ్చాయి.  అయితే టాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోలతో వర్క్ చేసిన శ్రుతి హాసన్.. చివరగా సలార్ మూవీలో కనిపించారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన ఆ సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు చిత్రాల పరంగా చూస్తే.. డెకాయిట్ మాత్రమే ఉంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షనైల్ డియో తొలిసారి ఇండస్ట్రీకి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఆ సినిమాలో అడవి శేష్ హీరోగా నటిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝుఀ% - 'సాహెూ' శ్రద్ధ పెళ్లి కబురు ఇప్పటికే ఆ సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో తుపాకీ పట్టుకుని.. శ్రుతి గ్లింప్స్ లో కనిపించారు. అడవి శేష్, శ్రుతి ప్రేమించుకుని విడిపోయి మళ్లీ కలిసి దోపిడీలు చేయడం చుట్టూ సినిమా తిరుగుతున్నట్లు టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది. ఇంటెన్స్, లవ్ యాక్షన్ చిత్రంగా డెకాయిట్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అయితే శ్రుతి ఆ మూవీ నుంచి తప్పుకున్నారని ప్రచారం సాగుతోంది. %ూశ్రీంశీ =ఝుఀ% - తొలిప్రేమ దర్శకుడికి ఇన్నాళ్ళకు ఓ లక్కీ ఛాన్స్ డేట్స్ ఇష్యూ వల్ల శ్రుతి హాసన్ డెకాయిట్ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. డైరెక్టర్ షనైల్ డియో తన ఫ్యామిలీలో మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడం వల్ల రీసెంట్ గా అమెరికాకు వెళ్లారట. ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్స్ వాయిదా పడ్డాయి! దీంతో తన డేట్స్ అడ్జెస్ట్ చేసుకోలేక శ్రుతి హాసన్.. మూవీ నుంచి బయటకు వచ్చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మూవీ యూనిట్.. మరో హీరోయిన్ కోసం సెర్చ్ చేస్తున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. %ూశ్రీంశీ =ఝుఀ% - స్టార్ సిస్టర్స్ రాకతో ఆ షో సూపర్ హిట్ దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సగం షూటింగ్ అయ్యాక శ్రుతి హాసన్ మూవీ నుంచి తప్పుకుంటే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని చెబుతున్నారు నెటిజన్లు. దానికి తోడు ఆమెకు సరైన రీప్లేస్ మెంట్ దొరకడం కష్టమని అంటున్నారు. కాబట్టి శ్రుతి హాసన్ కోసం మేకర్స్ వెయిట్ చేయడమే కరెక్ట్ అని అభిప్రాయపడుతున్నారు. మరి డెకాయిట్ విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాల్సి ఉంది.